www.netifocusnews.com
నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

# తెలంగాణ జిల్లాలు

మంగళవారం 22, అక్టోబర్ 2024 పేజీలు: 04



## శాంతి, భద్రతలతోనే అభివృద్ధి సాధ్యం

- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి
- పోలీసు అమరవీరుల త్యాగం చిరస్మరణీయం
- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
- వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా అమరవీరుల దినోత్సవం

వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:

**శాంతి భద్రతలతోనే అభివృద్ధి** సాధ్యమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. సోమవారం పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో ఎస్పీ రావుల గిరిధర్ ఆధ్వర్యంలో చేపట్టిన పోలీసు కవాతు కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమరవీరుల స్థూపానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మిగతా 2లో..











## రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటిచెప్పాలి..

- ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం స్వచ్ఛందంగా సేవ చేయాలి
- రామప్పకు యునెస్కో గుర్తింపునకు ప్రొఫెసర్ పాండురంగారావు కృషి మరువలేనిది: మంత్రి సీతక్క

ఫోకస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి, అక్టోబర్ 21:

**రామప్ప నందు వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2024** కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలనీ, ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం స్వచ్ఛందంగా సేవ చేయాలని మిగతా 2లో..

## మాలల ఆత్మ గౌరవ సభకు తరలిరండి

- ఆత్మ గౌరవ సభ వాల్ పోస్టర్ విడుదల
- ఎస్సి వర్గీకరణకు వ్యతిరేక ఉద్యమం ఉధృతం చేస్తాం
- మాల మహానాడు రాష్ట్ర నేత కుంద మల్లికార్జున్



2 లో

# శాంతి భద్రతలతో అభివృద్ధి సాధ్యం



పోలీసు అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. సమాజంలో శాంతి స్థాపన కోసం అసాంఘిక శక్తులతో జరిపిన పోరులు అసువులు బాసిన పోలీసు అమరుల త్యాగాలు యువతకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ప్రజల భద్రత రక్షణ చర్యల్లో భాగంగా శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసు వ్యవస్థ ముందుకు సాగుతుందన్నారు.

(మొదటిపేజీ తరువాయి..)

ఆ తర్వాత అమరవీరుల కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది కలిసి రెండు నిమిషాల పాటు మౌనం వహించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీసు అమరవీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని అన్నారు. ప్రజా అవసరాల కోసం సంరక్షణ కోసం ఏర్పడ్డ పోలీసు వ్యవస్థ ప్రజలకు భద్రత కల్పించడంలో ముందుండాలని ఆకాంక్షించారు.

**అమరుల త్యాగాలు చిరస్మరణీయం..**

అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన బాధ్యత తప్పకుండా ఉంటుందని సూచించారు. 1959 అక్టోబర్ 21న కేంద్ర సాయుధ బలగాలకు చెందిన సిబ్బందిని ఈశాన్య ప్రాంతంలో చైనా సైనిక దళాలు ఆకస్మిక దాడి చేసి పదిమంది భారత జవాన్లను మట్టుబెట్టారని గుర్తు చేశారు. అమరుల ప్రాణ త్యాగాలకు ప్రతీకగా ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న పోలీస్ ఫ్లాగ్ డే గా జరుపుకుంటున్నామని తెలిపారు. అమరవీరుల వారోత్సవాలను అక్టోబర్ 31 వరకు జరుపుకోవాలని అందులో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు షార్ట్ ఫిలిమ్స్ ఫోటోగ్రఫీ రక్తదాన శిబిరాలు సైకిల్ ర్యాలీ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాందాస్ తేజవత్ సాయుధ దళ అదనపు ఎస్పి వీరారెడ్డి డిఎస్పి వెంకటేశ్వరరావు ఆర్ ఐలు శ్రీనివాస్, అప్పలనాయుడు సిఐలు నాగభూషణరావు రాంబాబు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలి

(మొదటిపేజీ తరువాయి..)

మంత్రి వర్యులు డాక్టర్ సీతక్క అన్నారు. ఈ రోజు వెంకటపూర్ మండలం పాలంపేట లోని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప లో మూడవ వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ 2024 ట్రైనింగ్ ప్రోగ్రామ్, యువ టూరిజం క్లబ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ 2024 గత నాలుగు రోజులుగా నిర్వహిస్తుండగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2024 వర్కింగ్ ఆన్ ది ఫ్యూచర్' అనే థీమ్‌తో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2024ను ఈరోజు 15 అక్టోబర్ 2024 నుండి 26 అక్టోబర్ 2024 వరకు నిర్వహించడం అభినందనీయమన్నారు. ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం స్వచ్ఛందంగా సేవ చేయడం ఒక ప్రత్యేకమైన అనుభవమని అన్నారు. %ఔెఎ%లో మాతో చేరండి అనే నినాదంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమం కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ నిర్వహిస్తున్నదనీ, 40మంది వాలంటీర్స్ దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి యువ టూరిజం క్లబ్స్ తెలంగాణ స్టేట్ లోని వివిధ కాలేజీల నుండి 40మంది స్టూడెంట్స్ మొత్తంగా 80మంది వాలంటీర్స్ పాల్గొనడం జరుతుందని




తెలిపారు. చరిత్ర సాంస్కృతి సాంప్రదాయాలు పర్యాటకం కాకతీయుల చరిత్ర కాకతీయుల కన్స్ట్రక్షన్ టెక్నాలజీ ఇతర అంశాలపై లెక్చర్స్, ఫీల్డ్ ట్రిప్స్ ఉంటాయని, తెలంగాణ పర్యాటక శాఖ తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నిర్వహించడం జరుగుతుందన్నారు. ట్రైనింగ్ అనేది ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమైనదని, ట్రైనింగ్‌లో దేశంలోని వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్ ద్వారా వివిధ సబ్జెక్టుల మీద క్లాసు నిర్వహించడం జరుగుతూ ఫీల్డ్ ట్రిప్‌లో కూడా చరిత్ర సాంస్కృతి సంప్రదాయాలు టెక్నాలజీ గురించి ఫీల్డ్ ట్రిప్ లో ఎక్స్ప్లెయిన్ చేయడం జరుగుతుందని, ఇది ఒక మంచి ఎన్టైట్మెంట్‌గా వాలంటీర్స్‌కి ఉపయోగపడుతుందని, స్టూడెంట్స్ ఏ సబ్జెక్టులు చదివినా కూడా చరిత్ర అనేది కంపల్సరీ ఏ సబ్జెక్టు వారికైనా అవసరం ఉంటుందనీ తెలుసుకోవడం చాలా ముఖ్యమైన దిగా భావించాలని మంత్రి వర్యులు సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ పాండు రంగారావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ టూరిజం ఆఫీసర్ సూర్య కిరణ్ యోగ టీచర్ యోగి రాంబాబు, రామప్ప దేవాలయ టూరిస్ట్ గైడ్స్ విజయ్ వెంకటేష్ కేంద్రపురావస్తు శాఖ సిబ్బంది, దేవాదాయ శాఖ సిబ్బంది, పర్యాటక అభివృద్ధి సంస్థ సిబ్బంది శ్రావణ్, రంజిత్, దేశంలోని నలుమూల నుండి వచ్చిన వాలంటీర్స్ హైదరాబాద్ సిటీ కాలేజ్ స్టూడెంట్స్ వరంగల్ పింగిలి మహిళా కాలేజీ స్టూడెంట్స్ కాకతీయ యూనివర్సిటీలో ఇస్త్రీ స్టూడెంట్స్, టూరిజం స్టూడెంట్స్ కాకతీయ యూనివర్సిటీలోని జియాలజి స్టూడెంట్స్ ములుగు డిగ్రీ కాలేజ్ స్టూడెంట్స్ తమిళనాడు నుండి ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ హైదరాబాద్ జెఎన్టియు ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.



# మిత్రుడికి స్నేహ హస్తం

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

35ఏళ్ల కిందట పదవ తరగతిలో కలిసి చదువుకున్న మిత్రుడు కానరాని లోకాలకు వెళ్లిపోవడంతో స్నేహితులంతా చివరి చూపుకు నోచుకోలేక పోయామని మదనపడ్డారు. చనిపోయిన కొన్ని రోజులకు తోటి మిత్రుడు చనిపోయాడని తెలిసి ఆ మిత్రులు తీవ్ర మనోవేదనకు గురై మిన్నకుండిపోలేదు. అలనాడు కలిసి చదువుకున్న మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ మిత్రుడి కుటుంబానికి స్నేహ హస్తం అందించాలని భావించారు. వాట్సాప్‌లో రెగ్యులర్‌గా చాటింగ్ చేసుకుంటూ మన మిత్రుడు చనిపోయాడని పెట్టిన మెసేజ్ కు రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల్లో ఉన్న మిత్రులతో పాటుగా విదేశాల్లో ఉన్న మిత్రులు కూడా ఔదార్యం చాటుకుని స్నేహబంధం విలువ చాటి చెప్పాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నదే తడవుగా ఎవరి ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా తోచినంత నగదును అప్పటికప్పుడు ప్రోగు చేసి మిత్రుడి కుటుంబానికి 50,000 అందించి స్నేహ హస్తం విడిపోనిదని దాతృత్వం చాటుకోవడంతో కుటుంబ సభ్యులు ఒకింత ఆశ్చర్య చకితులయ్యారు. వనపర్తి జిల్లా లోని పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామానికి చెందిన పలుస భాస్కర్ గౌడ్ (50) పుట్టినప్పటి నుంచి ఎలాంటి ఆరోగ్య సమస్యలు లేకుండా నిత్యం ఆరోగ్యంగానే ఉంటూ హైదరాబాదులో ప్రైవేటు ఉద్యోగం చేసుకుంటుండగా అకస్మాత్తుగా అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఈ నెల 13న తుది శ్వాస విడిచారు. ఈ సమాచారం మిత్రులకు ఎవ్వరికీ తెలియక పోగా భాస్కర్ గౌడ్ సతీమణి రమాదేవి భాస్కర్ గౌడ్ స్నేహితుడైన జనార్ధన్ గౌడ్ కు ఫోన్ చేసి చెప్పడంతో ఆయన వెంటనే వాట్సాప్ గ్రూప్ లో మెసేజ్ పెట్టడంతో సహచర మిత్రులంతా దిగ్భ్రాంతికి గురయ్యారు. ఈ నేపథ్యంలో ఆదివారం జరిగిన దశదినకర్మకు అందుబాటులో ఉన్న సహ మిత్రులు హాజరై భాస్కర్ గౌడ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భాస్కర్ గౌడ్ సతీమణి రమాదేవి, కూతురు ఇందు, కుమారుడు సాయి ప్రసాద్ లను ఓదార్చి సానుభూతి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంతో స్నేహబంధం విలువ చాటి చెప్పడం వల్ల స్నేహమంటే ఇదేరా అని గ్రామస్తులు ప్రశంసించారు. కార్యక్రమంలో నాగరాణి, నిర్మలారెడ్డి, శోభారాణి, రామచంద్రయ్య గౌడ్, కొండన్న సాగర్, రామచంద్రారెడ్డి, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాలల ఆత్మ గౌరవ సభకు తరలిరండి

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)ం -ఆర్.భరత్ అక్టోబర్ 21:**

అమ్రాబాద్ మండల పరిధిలోని మాధవాణీ పల్లి,బీకే తిరుమలాపూర్ లక్ష్మాపూర్ వంగురోనిపల్లి కొత్తపల్లి మల్కామామిడి వెంకటేశ్వర్ల భావి తుర్కపల్లి మన్ననూర్ తదితర గ్రామాలలో పర్యటించి అక్టోబర్ 27న నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలో జెడ్పీ గ్రౌండ్లో మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించే మాలల ఆత్మగౌరవ సభకు సంబంధించిన వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా మాల మహానాడు రాష్ట్ర నేతలుకుంద మల్లి కార్జున్, కల్ములనాసరయ్య, మధ్యల దివాకర్ మాట్లాడుతూ.. ఎస్సి వర్గీకరణకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమంలో ప్రతి ఇంటి నుంచి ప్రతి గ్రామం నుంచి మాలలు తరలివచ్చి ఉద్యమాన్ని ఉధృతం చేయాలని ఎస్సీ వర్గీకరణ జరిగితే మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. మాలలంతా రాజకీయాలకు అతీతంగా తరలి వచ్చి బహిరంగ సభలను విజయవంతం చేయాలని అన్నారు. ఈ బహిరంగ సభకు రాష్ట్రంలో ఉన్న మాల ప్రజా ప్రతినిధులతో పాటు మాల మేధావులతో పాటు నాగర్కర్నూలు ఎంపీమల్లురవి అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీ కృష్ణ కూడా పాల్గొంటారని అన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, యశ్వంత్, బాబు,అరుణ్, రంజిత్, గోవర్ధన్, అంజి, కృష్ణ, కేశవులు భీమయ్య, అంబ నారాయణ, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.







## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

**ఫోకస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి అక్టోబర్ 21**

ఎమ్మెల్యే నాగరాజు కలిసిన వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని ఏనుమాముల మార్కెట్ యార్డులో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే నాగరాజు అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ జర్నలిస్టులు అందరు సమన్వయంతో పని చేస్తూ ముందుకెళ్లాలని అన్నారు. విలువలతో కూడిన జర్నలిజంతో ప్రజల మన్ననలు పొందుతూ ప్రభుత్వానికి,ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని సూచించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అర్హులైన జర్నలిస్టులకు అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు.. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు కూడా అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) గౌరవ అధ్యక్షులు ఐత ప్రవీణ్ కుమార్, అధ్యక్షులు మల్లెపాక కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు బుర్ర వెంకటరమణ, మునుకుంట్ల దేవేందర్, కార్యదర్శి బండారి విక్రమ్, కోశాధికారి పిట్టల భాస్కర్, ప్రచార సమన్వయ కర్త పసునూరి మురళి,ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్, కార్యవర్గ సభ్యులు గడ్డం నాగరాజు, కత్తి వేణు కుమార్, ఆభర్ల రాజ కొమురయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా యువతీ యువకులకు సువర్ణావకాశం

**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ అక్టోబర్ 21**

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో నేషనల్ స్మాల్ ఇండస్ట్రీస్ కార్పొరేషన్ వారు అందిస్తున్న పథకాల గురించి డిగ్రీ పీజీ ఐటిఐ ఇంజనీరింగ్ పూర్తి చేసి ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి పొందడానికి తేదీ 22 అక్టోబర్ 2024 మంగళవారం రోజు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో మంతటి చౌరస్తా దగ్గర వున్న తేజ కన్వెన్షన్ హాల్లో ఉదయం 10 గంటలకు అవగాహన మరియు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు కావున జిల్లాకి చెందిన నిరుద్యోగ యువతీ యువకులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగపరచుకొని ఉపాధి అవకాశాల్ని పొందాలని కోరిన నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బి సంతోష్.

# అవినీతి అధికారి ప్రభు వినయ్‌ని కాపాడుతున్నదెవరు?

**-ఆధారాలతో సహా ఫిర్యాధు చేసినా...చర్యలు తీసుకోవటానికి భయమెందుకు?**

**-అక్రమార్కులకు సహకరిస్తున్న ఎక్సైజ్ కమిషనర్.**

**-ఆమ్యామ్యాలు తీసుకున్నారా...లాలూచీ పడ్డారా?**

**-రేపటిలోగా అతడిని సస్పెండ్ చేయాలి.**

**-లేనిపక్షంలో హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేస్తాం.**

**-బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్.**



**వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:**

వనపర్తి ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రభు వినయ్ అవినీతి అక్రమాలపై ఆధారాలతో సహా ఫిర్యాధు చేసినా కూడా అతడిపై ఎటువంటి చర్యలు తీసుకోకుండా కాపాడుతున్నారని బిసి పొలిటికల్ జెఏసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ అధికారులపై మండిపడ్డారు.

సోమవారం నాంపల్లి లోని అబ్కారి భవన్ ముందు ఆయన మీడియాతో మాట్లాడారు .

ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ ప్రభు వినయ్ కుమార్ గత 4 నెలల నుంచి విధులకు హాజరు కాకుండా, హాజరు రిజిస్టర్ మరియు ఫైళ్లను ఇంటివద్దకే తెప్పించుకుని సంతకాలు చేస్తూ జీతం తీసుకుంటున్నాడని వనపర్తి జిల్లా కలెక్టర్, ఎక్సైజ్ కమిషనర్, ప్రిన్సిపల్ సెక్రెటరీకి ఫిర్యాదు చేసి 17 రోజులైనా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోకుండా అతడిని ఎందుకు కాపాడుతున్నారో అర్థం కావడం లేదన్నారు.

సర్వీస్ రిజిస్టరులో పదవ తరగతి సర్టిఫికేట్ ప్రకారం పుట్టినతేదీ 06 జూన్1964 వుందని , ఆధార్ కార్డులో మాత్రం ఉద్దేశపూర్వకంగానే తేది 06 జూన్1969కి మార్చుకుని, చట్టవిరుద్ధంగా సర్వీస్ పొడిగించుకోవటంతో పాటు సీనియారిటీ లిస్టులో అక్రమాలకు పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఈ తతంగమంతా ప్రస్తుత ఎక్సైజ్ కమిషనర్ సహకారంతోనే జరిగిన్నట్టు తెలుస్తుందన్నారు.

ప్రభు వినయ్ బిసి కులంలో పుట్టి క్రిస్టియనుగా మారి ఉద్యోగంలో జాయిన్ అయ్యాడని, ఆతరువాత క్రిస్టియానిటి మతం తీసుకున్న వారు తమ తమ కులానికి వెళ్ళటానికి అవకాశం కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఘర్ వాపసి స్కీం కింద బిసి కులంలోకి వెళ్లకుండా నిభందనలకు విరుద్ధంగా ఎస్సిగా మార్చుకుని, నిజమైన ఎస్సీ సోదరులకు అన్యాయం చేశాడన్న అరోపణలు కూడా అతనిపై ఉన్నాయన్నారు. ప్రభుత్వ ఉద్యోగి ఒకసారి విధుల్లో చేరాక అతడి కులం మార్చుకోవడం నిబంధనలకు విరుద్ధమన్నారు. రేపటిలోగా అతనిని సస్పెండ్ చేయడంతో పాటు ఒక నిజ నిర్ధారణ కమిటీ వేసి అతడి అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని, లేనిపక్షంలో ఎల్లుండి హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేస్తామని, అప్పుడు ఆయనతో పాటు ఆయనకు సహకరించిన వారి బండారం మొత్తం బట్టబయలు అవుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఏసి నాయకులు బడే సాబ్, రాఘవేందర్ గౌడ్, మ్యాదరి రాజు, సాయిబాబా, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా విజయవంతమైన రక్త దాన శిబిరం




**అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ అక్టోబర్ 21**

పోలీస్ అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా పోలీస్ శాఖ, మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ అచ్చంపేట వారి సౌజన్యం తో ఏర్పాటు చేయబడిన రక్త దాన శిబిరం ను డీఎస్పీ శ్రీనివాస్ ప్రారంభించగా , ముఖ్య అతిథిగా ఎల్ ఎన్. తెప్ప శ్రీనివాసులు పాల్గొనడం జరిగింది. ఇందులో చుట్టూ ప్రక్కల గ్రామాలైన అమ్రాబాద్, లింగాల, ఉప్పునూతల , మండలాల నుండి రక్తాన్ని ఇవ్వడానికి దాతలు ముందుకు రావడం జరిగింది. మొత్తం 180 యూనిట్ల రక్తం సమ కూరడం జరిగింది. ముఖ్య అతిథిగాపాల్గొన్న తెప్పశ్రీనివాసులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రక్త దానం చేయాలి. వారు పరోక్షంగా ఎంతో మంది ప్రాణాలను కాపాడిన వారవుతారని, రక్తం ఇవ్వడం ద్వారా రక్త పోటు, క్యాన్సర్, మరియు గుండె సంభందించిన ఎన్నో వ్యాదులు రాకుండా జాగ్రత్త పడ వచ్చు , మా ప్రతి లయన్స్ క్లబ్ లో రక్త దాన శిబిరాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖకు సంబంధించి డీఎస్పీ శ్రీనివాస్, సీఐ రవీందర్,శంకర్ నాయక్ అన్ని పీస్ ల ఎస్. ఐ లు పాల్గొనడం జరిగింది. లయన్స్ క్లబ్ ఆఫ్ అచ్చంపేట తరుపున జోన్ చైర్మెన్ శ్రీ శివ్వ శ్రీనివాసులు , అధ్యక్షులు మోక్తాల వెంకటేష్ సెక్రెటరీ పోల శ్రీనివాస్ కోశాధికారి శివ శంకర్ మరియు రక్త దాన ప్రోగ్రాం ఇన్చార్జి మండికారి బాలాజీ , సీనియర్ లయన్ మెంబెర్స్ సూరి శెట్టి విజయ కుమార్ గారు, నరేష్ , లింగా రెడ్డి , వెంకట్ రమణ , వాడకట్టు వినోద్ గారు, జూలూరి అశోక్ , నాగ రాజు , తదితరులు పాల్గొనడం జరిగింది.



## ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులకు వేధిస్తున్న మంచినీటి కొరత

**అచ్చంపేట నియోజకవర్గం నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్ భరత్ అక్టోబర్ 21**

అచ్చంపేట పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటుచేసిన నేటి శుద్ధి యంత్రము గత కొన్ని నెలల నుండి పనిచేయకపోవడంతో ప్రయాణికులకు తాగు నీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నా రు. అక్కడ ఏర్పాటు చేసిన నీటి శుద్ధి యంత్రము నిరుపయోగంగా మారడంతో అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నీటి శుద్ధి యంత్రము వృధాగా దర్శనమిస్తూ ఆ శుభ్రంగా ఉండడంతో ప్రయాణికులు తాగడానికి మంచినీటిని బస్టాండ్ ఆవరణంలో ఉన్నటువంటి షాపులో డబ్బులు చెల్లించి కొనుక్కుని తాగుతున్నారు. కావున అధికారులు చొరవ తీసుకొని తాగునీరు సౌకర్యం కల్పించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# లాకావత్ శ్రీను కుటుంబానికి పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి ఆర్థిక సాయం

**ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ద్వారా 20వేల రూపాయల నగదు సాయం..**

**ప్రతి నిరుపేద కుటుంబాన్ని ఆదుకుంటా..**

**పేదలకు సాయం చేసే గుణం తప్ప స్వార్థం లేదు పి ఎస్ ఆర్..**

**ఉన్న ఊరును కన్నతల్లి లాంటి నిరుపేద ప్రజలను నా కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు తోచిన సాయం చేస్తా...**

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి శ్రావణ్ రాయపర్తి

పాలకుర్తి నియోజకవర్గం మేకల తండ గ్రామపంచాయతీకి చెందిన లాకావత్ శ్రీను ఇటీవల కాలంలో పోలీస్ స్టేషన్ ముందు పెట్రోల్ పోసుకొని తనని తాను కాల్చుకొని మృతి చెందిన శ్రీను కుటుంబాన్ని పరామర్శించి 20వేల రూపాయల నగదు సాయం చేసి ఆదుకున్న ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి, అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ద్వారా రాజకీయాలకతీతంగా





నిరుపేద కుటుంబాలను గుర్తించి ఆ కుటుంబాలకు ఆర్థిక సాయం చేయడం జరుగుతుందని శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.అంతేకాకుండా ఇయాల పాలకుర్తి నియోజకవర్గంలో లకవత్ శ్రీను మరణం చాలా బాధాకరం లాకావత్ శ్రీను కు జరిగిన అన్యాయం ఇతర కుటుంబాలకు జరగకూడదని శ్రీను చావుకు కారణమైన ఎంత పెద్ద మనుషులైన శిక్షించాలని ఎస్‌ఆర్‌ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి మీడియాకు తెలియజేశారు. ఇక మీదట కూడా గిరిజన తండాలని గాని గుడాలని గాని పాలకుర్తి నియోజకవర్గం లో కులాలకు అతీతంగా పార్టీలకు సంబంధం లేకుండా ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ఎస్టి యూనియన్ ఉపాధ్యక్షుడు సురేందర్ రాథోడ్ ఆధ్వర్యంలో నిరుపేద కుటుంబాలను గుర్తించి ఆ గ్రామానికి కావలసిన సౌకర్యాలను గుర్తించి కార్యక్రమాలు చేయడం జరుగుతుందని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మీడియాకు తెలియజేశారు. అంతేకాకుండా లకావత్ తండాకు చెందిన శ్రీను కుటుంబాన్నికి ఆదుకోవాలి సార్ అని సురేందర్ రాథోడ్ నా దృష్టికి తీసుకురాగా తప్పకుండా చేస్తామని కూడా చెప్పి లాకవత్ శ్రీను కుటుంబానికి తండా పెద్ద మనుషుల మరియు యువ నాయకుడు సురేష్ నాయక్ యువకుల ఆధ్వర్యంలో 20వేల ఆర్థిక సహాయం ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తండాకు చెందిన మాజీ సర్పంచ్, యువ నాయకుడు సురేష్, తండా పెద్దలు గిరిజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు...



## వెంకన్న కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం..

**ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పి ఎస్ ఆర్...**

నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి శ్రావణ్ రాయపర్తి

రాయపర్తి మండలం తిరుమలాయపల్లి గ్రామంలోని ఇటీవల మరణించిన బొమ్మర వెంకన్న, కుటుంబాన్ని ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఎండి పరిపాటి శ్రీనివాస్ రెడ్డి గారు, పరామర్శించి వారికి 50 కేజీల బియ్యం వంటనూనె మరియు నగదు 5000 రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో మిత్రులు గజవెల్లి ప్రసాద్, పాశం నరోత్తం రెడ్డి,ఎండి యూసఫ్,చెల్లోజు నాగయ్య, తదితరులు పాల్గొన్నారు....

## స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

హన్మకొండ(నేటి ఫోకస్ న్యూస్)అక్టోబర్ 21

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా కాజీపేట మండల స్థాయి పోటీల్లో కాజీపేట మైనార్టీ బాలుర గురుకుల నుండి ఖోఖో,కబడ్డీ, వాలీబాల్ ఆటల లో యూ14,యూ 17 విభాగంలో13మంది విద్యార్తులు విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ కాజీపేట మైనారిటీ బాలుర పాఠశాల నుండి మంచి ప్రదర్శన చేసి గురుకుల కు మంచి పేరు తీసుకొచ్చారు పాఠశాల పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కాంబోజు రమేష్ ని ప్రత్యేకంగా అభినందించారు.ఆర్ఎల్సి,ప్రిన్సిపాల్ తనుగుల శ్రీనివాస్, ఫిజికల్ డ్కెరెక్టర్ కాంబోజు రమేష్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రాయపర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు



నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి శ్రావణ్ రాయపర్తి

రాయపర్తి మండలం బాలు నాయక్ తండా కు చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు జుమ్మీలాల్ అన్న కూతురు మంజుశ్రీ -రాజేందర్ ల వివాహ మహోత్సవ వేడుక వారి స్వగృహంలో జరగగా వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన. రాయపర్తి మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రేడ్డి మండల ఉపాధ్యక్షులు భూక్యా సమ్మయ్య మండల నాయకులు :- రే%శీ%టలా గోవర్ధన్ రేడ్డి,ఐరెడ్డి ఎల్లా రేడ్డి,చిర్రా మల్లయ్య,కిషన్ నాయక్,దేదావత్ రామ, పరమేష్,సురే%శీ%దర్,లక్ష్మణ్‌లి మరియు తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ వ్యాధి పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎమ్మార్డిఎస్ ఎన్జీవో

అచ్చంపేట నియోజకవర్గం (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి) ఆర్ భరత్ అక్టోబర్ 21



అచ్చంపేట పట్టణంలోని లింగాల చౌరస్తా, పాత బస్టాండ్ గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్ టంగాపూర్ కాలనీ మరియు ఆమాలి అడ్డపై మరియు జనాలు ఎక్కువ ఉన్న ఏరియాలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్, దిశా నాగర్ కర్నూల్ , ఎమ్మార్డీఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై ప్రజలకు అవగాహన నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా అచ్చంపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ మహేష్ మాట్లాడుతూ ఎయిడ్స్ వల్ల ప్రజల్లో కలిగే ఫలితాలు అదేవిధంగా ఎయిడ్స్ ద్వారా కుటుంబంలో జరిగే అనర్థాల గురించి ఎయిడ్స్ నుండి ఇప్పటికే చాలామంది ప్రాణాలు కోల్పోయారని కావున ఎయిడ్స్ బారిన పడకుండా ఉండాలంటే పాటించవలసిన జాగ్రత్తలను కూడా తెలియజేయడం జరిగినది. అదేవిధంగా మొబైల్ వ్యాన్ ద్వారా ఎల్ఈడి స్క్రీన్ పై వాటి వల్ల కలిగే అనర్థాల గురించి చూయిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. తదనంతరము విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది. దానితోపాటు ఎయిడ్స్ బారిన పడిన వారు కూడా సంబంధించిన వైద్యము తీసుకొని పౌష్టిక ఆహారం ఎక్కువగా తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చుని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ దిశ డి ఎం డి ఓ సాయికుమార్ , స్వచ్ఛంద సంస్థ ఎం ఆర్ డి ఎస్ కౌన్సిలర్ పద్మ, ఎల్ టి అనురాధ ఓ ఆర్ డబ్ల్యు అంబికా, ఆర్టీసీ కంట్రోలర్ చంద్రారెడ్డి, హెల్త్ సూపర్వైజర్ హనుమంతు ఆశా వర్కర్లు మరియు ఆర్ఎంపీ డాక్టర్లు కదిరితురులు పాల్గొన్నారు.

## కంది పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఫోకస్ న్యూస్ ప్రతినిధి( స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి ) అక్టోబర్ :21

సంగారెడ్డి జిల్లా కంది మండలంలో ఆత్మీయ పలకరింపులతో ఆహ్లాదంగా మారిన కంది పాఠశాల ఆత్మీయ పలకరింపులు, అన్యోన్యత భావంతో నాటి మాటల స్మృతులను నేడు గుర్తు చేసుకోవడంతో పాటు 27 సంవత్సరాల తర్వాత నాటి మిత్రులు, ఉపాధ్యాయులతో కలిసి 10వ తరగతి (1996-1997) పూర్వ విద్యార్థులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం



నేత్రపర్వంగా కొనసాగింది. కంది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత 27 సంవత్సరాల క్రితం పూర్తి చేసుకున్న పదవ తరగతి విద్యార్థులు నేడు మళ్లీ కలిసి నాటి మధురస్మృతులను గుర్తు చేసుకున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని కాశీనాథ్, మన్నె మల్లేష్, విజయ్ కుమార్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, బి.రాధ గార్ల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. నాటి ఉపాధ్యాయులు సైతం , పెరిగి పెద్దయిన తమ విద్యార్థులతో ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులందరూ కలిసి ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులు మేము విద్య చెప్పిన విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో కలిసి మంచి స్థాయిలో ఉన్నందుకు గాను మేము గర్వపడుతున్నామని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు %జీ% శ్రీనివాస్, పాండు, గౌస్,ఎల్లమ్మ ,లింగం, గణేష్. మొయినొద్దిన్, జైనుల్లా మొదలగు వారు పాల్గొన్నారు.